COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


## విలేకర్ల సమావేశం – 16 మే, 2020 – విజయవాడ

### కరోనా ప్యాకేజీ కాదు కార్పోరేట్ ప్యాకేజీ - కేంద్రం నుండి రాయితీలకై పోరాడండి

**సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ పిలుపు**

20 లక్షల కోట్ల ప్యాకేజీ పేరుతో మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కుచ్చుటోపీ పెట్టింది. బడా కార్పోరేట్ వర్గాలకు వరాలు కురిపించింది. బ్యాంకు బకాయిలు ఎగ్గొట్టినోళ్ళకి కోటాను కోట్లు కట్టబెట్టినా కనీసం 20 లక్షల కోట్లలో సామాన్య ప్రజల కోసం రు. 25 వేల కోట్లు కూడా లేవని నిపుణులు తేల్చారు. ఇది కూడా తక్షణం ఉపయోగానికి పనికొచ్చేవి కాదు. ఎక్కువగా అప్పుల రూపంలోనే ఉంది. పెట్రోలు, గ్యాస్, విద్యుత్ ధరలు పెంచేశారు. ఒకవైపు మద్యం అమ్మకాలతో దోచుకుంటూ ప్రజల నిత్యావసరాలకు ప్యాకేజీ ప్రకటించలేదు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇంత నిస్సిగ్గుగ్గా సంపన్నులకు మన సంపదను కట్టపెట్టలేదు.

సంపద సృష్టించే 10 కోట్ల మంది వలస కార్మికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కాని మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. వేల కిలోమీటర్లు నడిచి పోతున్న వారికి రవాణా ఏర్పాటు చేయలేదు. పైగా రైళ్లలో అదనపు చార్జీలు వసూలు చేశారు. కనీసం భోజనం, తాగునీరు కూడా ఏర్పాట్లు లేవు.

లాక్ డౌన్ వలన పరిశ్రమలు మూతపడటంతో లక్షలాది కార్మికులు వీధినపడ్డారు. భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత రంగాల కార్మికులు ఉపాధి కోల్పోయారు.

పంటలు పండించే రైతు కూలీలను, మోడీ ప్యాకేజీ గాలికొదిలేసింది. మత్స్య, తోటలు, పశు పెంపకానికి తోడ్పాటు పేరుతో లక్షన్నర కోట్లు కార్పోరేట్ వ్యాపారులకు కట్టబెడుతోంది. ఈ పేరుతో కార్పోరేట్ వ్యవసాయానికి తెరలేపుతోంది. ఇది వ్యవసాయానికి మరణశాసనం. పేదవాళ్లకేమో అకౌంట్లలో ఐదు వందలు, 5 కేజీల బియ్యమా? కార్పొరేట్లకేమో వేలకోట్లా? మోడీ ప్యాకేజీ నిర్వాకం ఇప్పుడు కూడా పక్షపాతమే.

పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకుండా బడా వ్యాపారుల దయా దాక్షిణ్యాలకు వదిలేసింది. వ్యవసాయ రుణాలపై ఎలాంటి రాయితీ ఇవ్వలేదు. వ్యవసాయ ఉత్పత్తులపై అంక్షలు సడలింపు రైతుల్ని ఆదుకునేది కాదు. బడా వ్యాపారవేత్తల లాభాలకే ఈ సడలింపు. రాష్ట్రంలో కౌలు రైతులకు గుర్తింపు కార్డులకు దిక్కులేదు, రైతు భరోసా ఆదుకోదు.

చేనేత, రజక, మత్స్య, క్షౌర, గొర్రెలు, మేకల పెంపకందార్లు, గీత వగైరా వృత్తిదారుల అవస్తలు వర్ణనాతీతం. వారికి రుణాలిస్తామంటున్నారు తప్ప వారడిగిన నెలకు రూ.10 వేలు, 50 కిలోల బియ్యానికి మొండిచెయ్యి చూపారు.

రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు అమలు కాలేదు. ప్రత్యేక హోదా ఇచ్చింది లేదు. ఇప్పుడైనా కోరిందానికి ప్రకటన లేదు. పైగా జిఎస్టీలో వాటా, బడ్జెట్ లోటు పూడ్చలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అన్ని పక్షాలను కూడగట్టి ఆందోళనే మిగిలిన మార్గం.

రాష్ట్ర ప్రభుత్వం సైతం లాక్ డౌన్‌లో ప్రజలను ఆదుకోడానికి బదులు విద్యుత్ చార్జీలు పెంచింది కానీ ఉపాధి కోల్పోయిన వారికి ఎలాంటి ప్యాకేజీ ఇవ్వలేదు.

**ప్రజలను ఆదుకోడానికి క్రింది చర్యలు చేపట్టాలి.**

**(1)** రేషనుకార్డు, బ్యాంకు అకౌంటుతో నిమిత్తం లేకుండా ప్రతి కుటుంబానికి నెలకు రు. 10వేలు చొప్పున 3 మాసాలు ఇవ్వాలి. మూడు నెలలు భత్యం తలకి 10 కిలోల చొప్పున ఇవ్వాలి.

**(2)** ఉపాధి కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వమే మూడు నెలల వేతనం ఇవ్వాలి.

**(3)** కాలి నడకన వెళ్తున్న వలస కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం రవాణా, భోజన వసతి తక్షణం కల్పించాలి.

**(4)** గ్రామీణ ఉపాధి పథకం పనులను పొడిగించాలి. పని ఇవ్వలేనిచో భృతి ఇవ్వాలి. పట్టణ పేదలకు ప్రత్యేక ఉపాధి పథకం ప్రకటించాలి.

**(5)** కేరళ తరహాలో 14 రకాల నిత్యావసర సరుకుల్ని 6 మాసాలకు ఉచితంగా అందించాలి.

**(6)** వృత్తిదారులకు ప్రత్యేక పథకాలు ప్రకటించాలి. 6 నెలలు నెలవారీ భృతి ఇవ్వాలి.

**(7)** మన రాష్ట్రంలో మద్యం అమ్మకాలను తక్షణం నిలిపి వేయాలి.

**(8)** కొత్త స్లాబుల పేరుతో పెంచిన విద్యుత్ బిల్లులను ఉపసంహరించుకోవాలి.

**(9)** రైతు రుణాలను మాఫీ చేయాలి. రైతు భరోసాను రు.18 వేలకు పెంచాలి.

**(10)** కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి రైతు భరోసా వెంటనే అందించాలి.

**(11)** గ్రామాల్లోనే రైతుల నుండి నేరుగా ఉత్పత్తులను ప్రభుత్వ మార్కెటింగు ఏజెన్సీల ద్వారా కొనాలి.

**(12)** మున్సిపల్, ఆశా, అంగన్వాడీలతో సహా ఆరోగ్య కార్యకర్తలకు కూడా కరోనా విధుల్లో ప్రోత్సాహాలు ప్రకటించాలి. ఆరోగ్య రక్షణకు చర్యలుండాలి.

= = = =